# తొలి అక్షరం

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 201 పేజీలు - 08 శనివారం 14 జూన్ 2025


## కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు

### - కక్షసాధింపు చర్యగా అని కవిత విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** ఫార్ములా-ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఖండించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ సర్కార్ మళ్లీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం అని పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల 16న విచారణకు రావాలని అవినీతి నిరోధక శా(ఏసీబీ) మరోసారి కేటీ-ఆర్‌కు నోటీ-సులు జారీ చేసింది. మే 26నే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని గతంలో ఏసీబీ నోటీ-సులు ఇచ్చింది. విదేశీ పర్యటన షెడ్యూల్ ఉందని.. తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీ-ఆర్ సమాధానం ఇచ్చారు. దీంతో తాజాగా ఇప్పుడు విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చింది.



## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్ మిగతావి 2లో

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ



- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా..?
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/అహ్మదాబాద్, జూన్ 13:** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోదీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. మిగతావి 2లో

### ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు

# ప్రారంభం

- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా మిగతావి 2లో





## 16న విచారణకు రండి

### - కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో మిగతావి 2లో

### తెలంగాణలో మరో ఐదు రోజులు

## భారీ వర్షాలు..!



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు మళ్లీ చురుకుగా మారాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నెల 14న నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, మిగతావి 2లో



## సిఎంను కలిసిన కొత్త మంత్రులు

### - అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.

### ఎసిబి నోటీసులు ముమ్మాటికీ

# కక్షసాధింపే...

- యథేఛ్చగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నా రని అనడానికి కెటిఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసు లే నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కెటిఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీ సేందుకే రేవంత్ రెడ్డి నోటీసులు పంపించారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బిఆర్ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టు-బడులు కూడా వచ్చాయని మిగతావి 2లో

### ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా

# రైతు భరోసా ఆగదు

- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
- కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
- ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**తొలి అక్షరం/ఖమ్మం,జూన్13:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథ పాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 మిగతావి 2లో

# సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

(మొదటి పేజీ తరువాయి)

నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్యవ పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇప్పటి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

# 16న విచారణకు రండి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీ బీ.. తాజాగా మరోసారి కేటీ–ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

# తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి)

నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

# దళితులపై అక్రమ కేసులు దారుణం


**- జైలులో ములాఖత్‌లో పరామర్శించిన ఎంపి కొండా**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** దళితులపై రేవంత్‌రెడ్డి సర్కా రు అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించడం అన్యా యమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైద రాబాద్ నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధి అత్తాపూర్‌లోని స్థాని కులపై పెట్టిన అక్రమ కేసులపై పార్లమెంటు–లో ప్రస్తావి ంచనున్నట్లు– తెలిపారు. మూడు రోజుల క్రితం జంతు కళేబరా లను వాంబే కాలనీలోని దళిత వాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సుమారు 21 మందిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈక్రమంలో చంచల్‌గూడ జైలులో ఉన్న హిందూ దళిత కార్యకర్తలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ములాఖత్ ద్వారా పరామర్శించారు. దళిత వాడలో జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులపై పార్లమెంటులో ప్రస్తావించ డమే కాకుండా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తామన్నారు

# ఎసిబి కేసుల్లో నిజాలు తేలుద్దామా..?

**- లై డిటెక్టర్ పరీక్షకు సిఎం రేవంత్ సిద్ధమా**

**- ఎక్స్ వేదికగా సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెడింట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు–.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు. ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్ధతను చాటుకుంటున్న ఈ తరుణంలో.. విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పేర్కొన్నారు. కేటీఆర్‌కు తాజాగా ఏసీబీ నోటీ–సులు జారీ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో జూన్ 16న విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ఆ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌పై దుయ్యబట్టారు.

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ–171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు–ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు–చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటు–లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

# ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు– నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్దీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు– కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు–బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు–నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

# ఎసిబి నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే...

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కెటిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నోటిసుల ప్రతాపం..? అని ప్రశ్నించారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయారని, అలాంటిది బిఆర్ఎస్ ప్రభుత్వం,కెటిఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొని వచ్చారని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబా ద్‌లో నిర్వహించి పెట్టు–బడులను ఆకర్షించారని, అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టు–బడి పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపిందని మండిపడ్డారు. అందాల పోటీ–తో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కెటిఆర్‌కి ఎసిబి నోటీసులు ఇచ్చిందని స్పష్టమవు తున్నదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని రకాలుగా వేధించినా ఆయన వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బిఆర్ఎస్ ఆపదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

**● వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు– చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు–తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు– సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు– వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ– అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం–2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు– డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు– చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతు భరోసా ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు– రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చు కుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడిం చారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పా రు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచి ంచారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు–, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ. 6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిపై ప్రాము ఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు– అవుతుంది. ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలం గాణలో మినిమం గ్యారెంటీ– ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్‌లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చి న తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్13:** పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న బంగారం ధరలు తాజాగా ఆల్ –టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,950 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,120 పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్ లో బంగారం ధరలు ఇలావున్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 92,950 చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,400కు పెరిగింది. దీంతో తొలిసారి గోల్డ్ రేటు– లక్ష రూపాయలకు చేరుకుంది. ఇక ఏపిలోని విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండి ధరపై 1,100 రూపాయలు పెరిగి.. 1,20,000కు చేరుకుంది.



# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు

**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 13:** గూడు (ఇల్లు) లేని తమకు సొంత ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటాలకు కేసముద్రం మండలం ఉప్పరపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారురాలు పాల్వాయి మౌనిక పాలాభిషేకం చేశారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లిలో పాల్వాయి మౌనిక,మురళి దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం తమకు ఇల్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటాలకు ఆ దంపతులు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లకు రూ.6లక్షలు, ఇతరులకు రూ.5లక్షల చొప్పున ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. ఉప్పరపల్లి గ్రామంలో 39 ఇల్లు మంజూరు కాగా లబ్ధిదారులందరు ఇంటి నిర్మాణాలు ప్రారంభించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల కార్యకర్తలు కోమాకుల రమేష్, తండ సంపత్, ఎర్రోజు సత్యనారాయణచారి, పసుల వెంకన్న, పోలేపాక ఉప్పలయ్య, మంద సాయిబాబా, మంద విక్రమ్, పందుల నాగేంద్రబాబు, పందుల అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేత

**● అందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని పి.ఆర్.జి గార్డెన్స్ లో 717 మంది ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంత రావు , అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు.ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషం అని గత కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంగా ఇందిరమ్మ ఇండ్ల మజూరు పత్రాలు పంపిణీ జరుగితుందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్సలు బాగోలేకపోయినా, ప్రతినెల వడ్డీ, అసలు రూ. 6,500 కోట్లు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, సన్నబియ్యం అందజేస్తున్నామని అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విదంగా సీయం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. నియోజకవర్గానికి హెచ్ఎండీఎ నిధుల 56కోట్లు మంజూరు అయ్యాయని బీబీనగర్ కు 16కోట్ల రూపాయలతో పనులు ప్రారంబిస్తామని అన్నారు.గత ప్రభుత్వంలో 10సంవత్సరాలలో వచ్చిన నిధులు ఇప్పుడు 18నెలలలో తీసుకొచ్చామని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు.

# శ్రీనివాసపురంలో భూభారతీ రెవెన్యూ సదస్సు

**● పాల్గొన్న యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వీరారెడ్డి**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో శుక్రవారం రోజున భూభారతీ రెవెన్యూ సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వీరారెడ్డి పాల్గొని భూ సమస్యలు లేని గ్రామాలను ఏర్పాటు చేయుటలో భాగంగా ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహిస్తున్నామని ఏలాంటి భూ సమస్యలు ఉన్న సదస్సులలో పాల్గొని వినియోగం చేసుకోవాలని తెలిపినారు.సత్వర పరిష్కారం అయ్యే వాటిని ఇక్కడ పరిష్కారం చేస్తామని కానీ దరఖాస్తులను వాటికి సంబంధించి నోటీసులు జారీ చేసి పరిష్కారం చేస్తామని తెలిపారు. ప్రతి దరఖాస్తుదారుడు దరఖాస్తు సమర్పించి రసీదును కచ్చితంగా పొందాలని సూచించారు. భూభారతి ద్వారా సత్వర సేవలు పొందవచ్చునని తెలిపారు. ఈ సదస్సులో 39 దరఖాస్తులు రావడం జరిగింది అని తహసీల్దార్ అన్నారు. శనివారం రోజున కొలనుపాక గ్రామంలో భూభారతీ రెవెన్యూ సదస్సు నిర్వహించబడుతుంది అని అన్నారు.ఆలేరు తహసిల్దార్ ఆంజనేయులు, గిర్ధావర్లు పూర్ణచంద్రరావు, భద్రయ్య, రెవిన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రీ స్కూల్ పిల్లల గ్రాడ్యుయేషన్ డే

**తొలి అక్షరం/కాజిపేట జూన్ 13:** కాజీపేట మండల కేంద్రంలోని రహమత్ నగర్ లో అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. సోమిడి సెక్టార్ పరిధి రహమత్ నగర్ లో అంగన్వాడి సెంటర్ 114 లో కొత్తగా అడ్మిషన్లు పొందుతున్న ప్రీస్కూల్ చిన్నారులకు ఘన స్వాగతం పలకడంతో పాటు ప్రీస్కూల్ విద్యాభ్యాసం ముగించుకొని ప్రీ ప్రైమరీ పాఠశాలకు వెళుతున్న విద్యార్థులకు వీడుకోలు పలికే గ్రాడ్యుయేషన్ డే, అంగన్వాడి బాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ డి.కవిత అంగన్వాడీ టీచర్లు డి.బాలశ్రీ శ్రీలత, కవిత, శ్రీదేవి లతోపాటు ఐకెపి మెంబర్ శ్రీదేవి, శోభ, సుజాత,అంగన్వాడి హెల్పర్స్ టి.విజయ, అన్నపూర్ణ, మదర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ డి.కవిత మాట్లాడుతూ అంగన్వాడి, అమ్మ ఒడి ప్రాధాన్యతను గురించి మదర్ కమిటీ సభ్యులకు, బాలింతలకు వివరించారు.

# అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్

**● యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అసంపూర్తి చేసిన భీమలింగం కాల్వ పనుల వలన వలిగొండ- సుంకిశాల గ్రామాల మధ్యన రోడ్డుకు అడ్డంగా తవ్వకాలు జరిపి రైతులు పంటలు వేసుకునే సమయం వచ్చిన ఇంతవరకు కల్వర్టు పనులు పూర్తి చేయక, మూసి నీటిని విడుదల చేయకుండా రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నందున తవ్వకాలు జరిపిన కల్వర్టు పనులు వెంటనే పూర్తి చేసి రైతులకు నీరు అందించాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా, వ్యక్తిగతంగా పనులు జరిగే ప్రదేశానికి పిలిపించి , పనులు త్వరితగతిన పూర్తి చేయాలని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ డిమాండ్ చేశారు. అందుకు అధికారులు వారం రోజుల్లో పనులు పూర్తి చేసి నీటిని అందిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొప్పుల యాది రెడ్డి, రాచకొండ కృష్ణ,బందారపు రాములు, కందుల తానేష, మంద నరసింహ, బొడిగె ఆనంద్, పాక పుల్లయ్య, మైసొల్ల రామ నర్సు, వలిగొండ మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి, ఎలిమినేటి వెంకటేశం, బిజెపి వలిగొండ మండల నాయకులు లోడే లింగస్వామి గౌడ్, గంగాధారీ దయాకర్, పిన్నింటి నరేందర్ రెడ్డి, మందుల నాగరాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం,మందడి రంజిత్ రెడ్డి, బుంగమట్ల మహేష్, ఆవుల శీను, ఫోలు నాగయ్య, మీసాల స్వామి, ఎర్రబోలు జంగయ్య, రావుల పద్మా రెడ్డి, సోలిపురం జనార్దన్ రెడ్డి, అంబటి సైదులు రెడ్డి , పిట్టల రాజు ,వివిధ గ్రామాల రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ధన్యవాదాలు

**● ఎమ్మెల్యే బీర్ల ఐలన్నకు తెలిపిన ఆలేరు నియోజకవర్గ ప్రజలు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజవర్గం శాసన సభ్యులు ప్రభుత్వవిప్ బీర్ల ఐలన్న ఆలేరు నియోజకవర్గానికి 4000 ఇండ్లను తెచ్చి పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ఆలేరు ప్రజలు బీర్ల ఐల్లన్నకి మనస్ఫూర్తిగా సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నారు.ఇందిరమ్మ ఇళ్లకు బహదూర్ పేటలో శుక్రవారం రోజున ముగ్గు పోయడం జరిగింది. ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ ఆధ్వర్యంలో 6వ వార్డులోని పిడిశేట్టి లక్ష్మి, కొలనుపాక సువర్ణల ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, సాగర్ రెడ్డి, బహదూర్ పేట కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింహులు, వట్టిపల్లి లక్ష్మణ్, కూళ్ల సిద్దులు, కూళ్ల జహంగీర్, కూళ్ల చంద్రశేఖర్, వార్డ్ యూత్ అధ్యక్షులు పర్శ నరేష్, వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంగి రంజిత్, గజరాజు ప్రకాష్, వట్టిపల్లి వినయ్, పుప్పాల రాజేష్, హౌసింగ్ డి ఈ, మున్సిపల్ కమిషనర్ ,వార్డ్ అధికారులు, పాల్గొన్నారు.

# రామన్నపేట రైతువేదికలో రైతులకు చట్టాలపై అవగాహన కలిపించిన ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్న పేట మండలంలోని రైతు వేదికలో లీగల్ ఎయిడ్ డెడ్ క్లినిక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాను సారం ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం రైతు వేదికలో హాజరై ప్రతి మంగళవారం శుక్రవారం విధిగా రైతు వెదికకు వచ్చిన రైతులకు చట్టంపైన అవగాహన కలిపించటం జరిగింది. చట్టం అందరికి సమాన అవకాశాలు కల్పింస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయ సేవలు అందాలని, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజల ముందుకు వచ్చి మనకు చట్టం ఇచ్చిన హాక్కులు చట్టం ద్వారా అందే సేవలను వినియోగం చేసుకోవాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిపై ఏవిధంగా న్యాయసేవలు, సహయాల విషయాలపై తెలియ జేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా - రైతులు సివిల్ క్రిమినల్ చట్టాల పట్ల అందరు అవగాహన కలిగి ఉండి ఉచిత న్యాయ సేవలను అందరు ఉపమోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలో13 మంది రైతులకు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.

# నిర్లక్ష్యం ఖరీదు వందల ప్రాణాలు..



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 13:** భవిష్యత్తును ఊహిస్తూ ఆత్మీయుల ఆలింగనంను ఆలోచిస్తూ గాల్లో ఎగిరిన ఆ ప్రాణాలు మంటల్లో మాడి మసై పోవడం విషాదం.. విమానం పేలిపోయి కాలిపోవడం పెను విషాదం.. పేరున్న సంస్థ వందల కిలోమీటర్ల స్టీరింగు అనుభవమున్న చేతులు ఐనా.. నిర్లక్ష్యం ముందు అందరూ మంటల్లో కాలిపోవడం అంతా బూడిదమయమవ్వడం ఓ విషాదం.. ప్రాణాలు పోసే జ్ఞానం కోసం యజ్ఞం చేస్తున్న ఆ తెల్ల కోటు డాక్టర్లు కలలో కూడా ఊహించలేదు విశ్రాంతి గదులు తమ సమాధులవుతాయని.. చావు విమానమై వస్తుందని..ఆ మెడికోలు మంటల్లో మాడిపోవడం ఎంత విషాదం..ముక్కలు ముక్కలైన దేహాలు కమురు వాసన వెదజల్లతున్నశవాల దిబ్బలు..ఆనవాల గుర్తు కోసండీ.యన్.ఏ టెస్టులేదిక్కవడంఎంత ఘోరం..ఎంత విషాదం..విమానం ఇంత మందిని మింగడం మరపురాని ఓ విషాదం.. **- డాక్టర్ ఫిరోజ్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్**



# కొండపురం మాజీ ఉప సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి తల్లిదండ్రులు మృతి

**- పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి జిల్లా మోటకొండూరు మండలం కొండపూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి మాతృమూర్తి అండమ్మ ఇటీవల మరణించారు.వెంకట్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి మరణించిన విషయం తెలుసుకుని పెద్ద కర్మ రోజున ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని కొప్పుల వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఐలేనీ కమలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు

**- అర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలానికి చెందిన పారిశ్రామిక వేత్తలు జయరాంరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఇంద్రసేన రెడ్డిల మాతృమూర్తి ఐలేని కమలమ్మ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, బొమ్మలరామారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు అంజనేయులు, మల్లేష్, మల్లారెడ్డి, వెంకటేష్ యాదవ్, రమేష్, కట్ట శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# అరూరు గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు.

# వనమహోత్సవం కార్యక్రమంపై సమీక్ష సమావేశం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటుట కోసం ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం ఎంపిడిఓ జె రాములు నాయక్ నిర్వహించారు. అన్ని గ్రామాల్లో మొక్కలు నాటుటకు స్థలాలను గుర్తించి పిట్టింగ్ వర్క్ స్టార్ట్ చేయించాలని ఎంపిడిఓ ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు.ఈ సమావేశంలో ఏపీఓ బి రమేష్ గౌడ్, ఈసీ ఎస్ శ్రీనివాస్ గౌడ్, టీఏలు ఏ మల్లేశం యాదవ్, డి శ్రీశైలం గౌడ్, జె యాదిరెడ్డి, డి నిర్మల మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.





# ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు

**- ప్రభుత్వ పాఠశాలలో చేరినందుకు తోటి విద్యార్థులకు అన్నం ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉంది: విద్యార్థి లోడి రక్షిత గౌడ్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం చికెన్ తో విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసిన లోడి రక్షిత గౌడ్. ఈ సందర్భంగా లోడి రక్షిత మాట్లాడుతూ నేను ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతిలో చేరాను.ఈ సందర్భంగా నా తోటి విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశాను మనకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య పౌష్టికాహారంతో భోజనం ప్రభుత్వ పాఠశాల మనకు అందిస్తుంది. నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్ కూడా ఇస్తుంది కావున విద్యార్థులు అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని కోరుతూ ప్రైవేట్ పాఠశాల వద్దు మనకు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో యాదగిరిగుట్ట ఏడిఏ శాంతి నిర్మల ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆత్మకూరు(ఎం) మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డీలర్ కేంద్రాలను తనిఖీ చేశారు. విక్రయ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ యాదగిరిగుట్ట శాంతి నిర్మల, ఎంఏఓ యాదగిరిగుట్ట సుధా, ఎంఏఓ బోధన్ పోచంపల్లి శైలజ, ఎంఏఓ ఆత్మకూరు(ఎం) బి పూజ, ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణా అనుమతి

**- ఇసుక అనుమతి లేకుండా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు: తాసిల్దార్ రమేష్ బాబు**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్13** :ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక రవాణా అనుమతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని నర్సింహులపేట తహశీల్దార్ రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలం మొత్తంలో 419 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో 271 ఇండ్లకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.ఇసుక రవాణా ఖర్చులను లబ్ధిదారులే భరించవలెనని రవాణాకు మాత్రమే అనుమతిని ఇచ్చిందని ఇసుక ఉచితమేనన్నారు. లబ్ధిదారులు మంజూరైన పత్రంతో పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్, ఎంపీడీవో సిఫారసు లేకతో తహశీల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ నెంబర్లను సమర్పించినచో కూపన్ జారీచేస్తామని అన్నారు.ప్రభుత్వ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సర్వేనెంబర్ 409లో గుట్టలకు ఆనుకుని ఉన్న భూమిని అక్రమంగా ఆక్రమిస్తున్నారనీ భూభారతీ సదస్సులో వినతిపత్రం సమర్పణ




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో(తేదీ:13-06-2025 ) శుక్రవారం రోజున అరూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కి అరూరు గ్రామం వేద శ్రీ వెంచర్ దగ్గర గల 409 సర్వే నంబర్ గుట్టలకు అనుకోని ఉన్న భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమిస్తున్నారని అట్టి భూమికి సర్వే చేయించి హద్దు రాళ్ళు నాటించగలరు . గుట్టకు అనుకోని ఉన్న మట్టిని కూడా తీసుకొని వెళ్లకుండా ఉండాలి అని తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది మరియు బద్ధం రామకృష్ణ రెడ్డి కాలనీ పక్కన బోడ గుట్ట చుట్టూ కూడా హద్దు రాళ్ళు నాటించగలరు అని వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ అరూరు గ్రామంలో గుట్టలు, బొడ్లు, గొర్రెలు, మేకలు , పశువులు మేపుకుంటూ ఊరి ప్రజలు జీవనోపాధి పొందుతున్నారని. తెలియజేయటం జరిగిందని చీలకమర్రి భాస్కర్ అన్నారు.

# ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అధినేత డా.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిజిటల్ క్లాస్ ప్రారంభించిన జెడ్పి సీఈవో






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా. ర్యాకల శ్రీనివాస్ వారి సొంత నిధులతో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్ కి సంబంధించిన స్మార్ట్ టీవీలను ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో శోభారాణి హాజరై ప్రారంభించారు.ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ సీఈఓ ఎన్ శోభారాణి, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా. ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో శోభరాణీ మాట్లాడుతూ తాజ్పూర్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ పాఠశాలకు ధీటుగా స్మార్ట్ టీవీలతో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.అదేవిధంగా ప్రస్తుత కాలంలో తల్లితండ్రులు డబ్బులు లేకపోయిన గవర్నమెంట్ స్కూల్ పై వున్నా అపోహలతో పిల్లలను ప్రైవేట్ స్కూల్ లో చేర్పిస్తున్నారని ఇకనైనా తల్లితండ్రులు అపోహలు మానుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగస్వాములైన ర్యాకల శ్రీనివాస్ ను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని ప్రతీ మండలానికి ఒకరు దాతలు ఇలా ముందుకు రావాలని అన్నారు. వారు చేసే సేవ కార్యక్రమాలను అభినందిస్తూ వారిని శాలువాతో సన్మానించారు. ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా.ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఏ విధమైన సహాయం కోరిన చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మండల పరిషత్ అధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, ప్రాథమిక ఉన్నత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎంపీఓ దినకర్, తాజ్ పూర్ గ్రామ పంచాయతీ సెక్రటరి వెంకటేష్, పాఠశాల చైర్మన్ ఓరుగంటి రమ్య, తాజ్ పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు, తల్లిద్రండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన పల్లె శ్రీనివాస్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రానికి చెందిన పల్లె శ్రీనివాస్ గౌడ్ ను టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీచేసిన సందర్భంగా శుక్రవారం నాడు హైదరాబాదులోని గాంధీభవన్లో మహేష్ కుమార్ గౌడ్ ను శ్రీనివాస్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఎన్ఎస్యుఐలో చేరి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశానని గుర్తు చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకునిగా పనిచేసి, యువజన సమస్యలతో పాటు మండల, నియోజకవర్గ సమస్యలపై చేసిన పోరాటాలను వివరించారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా పనిచేస్తూ నాటి తెలుగుదేశం పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించి, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దడంలో శక్తి మేరకు పనిచేశానని అన్నారు. తనపై నమ్మకంతో తనను టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించేందుకు సహకరించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టా పత్రాలు పొందిన మొదటి దశ లబ్ధిదారులు కంబాలపల్లి అలివేలు భర్త మల్లయ్య, జిల్లాల పద్మమ్మ భర్త యాదిరెడ్డి భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగానీ మల్లేశం గౌడ్,తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైల్ల దామోదర్ రెడ్డి, రంగ స్వప్న స్వామి, నోముల యాదగిరి,వేముల గణేష్,తవిటి వనజ మరియు గ్రామ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. మొదటి దశలో మండల కేంద్రానికి 42 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరిగిందని,లబ్ధిదారుల ఇండ్ల భూమి పూజలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రెండో దశలో వచ్చే నెలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల మంజూరు జరుగుతుందని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఎలాంటి ఆటంకాలు, అవరోధాలు తలెత్తకుండా కృషిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెసు పార్టీ నాయకులు.

# బీసీలను చైతన్య పరచడానికి గ్రామస్థాయి నుంచి మహిళ గ్రామ కమిటీలు ఏర్పాటు

**● జాతీయ బిసి సేన అధ్యక్షులు బర్క కృష్ణ వెల్లడి ● నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ● ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ జిల్లా కన్వీనర్ సదర్ శ్రీనివాస్**





**తొలి అక్షరం/నందిగామ, జూన్ 13:** రంగారెడ్డి జిల్లానందిగామ మండల అధ్యక్షురాలు గంగిశెట్టి జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప నియోజకవర్గ మహిళా కమిటీ అధ్యక్షురాలు భాష వరలక్ష్మి, అసెంబ్లీ కార్యదర్శి శారద నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ జిల్లేడు చౌదర్ గూడా మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ మున్సిపల్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాలలో రాణించాలని సమాజ సేవలో ముందుండాలని రాజకీయ రంగంలో కూడా ప్రతి ఒక్కరు చైతన్య వంతులై బీసీల హక్కుల కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు గ్రామస్థాయి నుంచి బీసీలు కులాలకు అతీతంగా ఐక్యత చాటాలని అప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.నూతన కమిటీ అధ్యక్షులుగా నాగుల గౌతమి ఉపాధ్యక్షులుగా వడ్ల నిర్మలమ్మ ప్రధాన కార్యదర్శిగా సరిత ముదిరాజ్ కార్యదర్శిగా మేదరి భాగ్యలక్ష్మి కోశాధికారిగా కమ్మరి సంగీత లను ఎన్నుకొని నియామక పత్రం అందజేయడం జరిగింది.

# అవగాహనతోనే అధిక దిగుబడులు

**● రైతులకు అవగాహన సదస్సు**

**● కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్త మాలతి**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్13:**అవగాహనతోనే అధిక దిగుబడులు సాధించవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్త మాలతి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక



కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. పంటల సాగుపై అవగాహన కల్పించారు. యూరియా అధిక వినియోగంతో ఆమ్ల తత్వం పెరిగి భూమిలోని సూక్ష్మజీవులు నశిస్తాయని,ఎరువులను మోతా దుకు మించి వేయవద్దని చెప్పారు.పంటల మార్పిడిని పాటించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.వరి వేసే ముందు పచ్చి రొట్టె పంటలు వేయాలని పెసర్లు,బొబ్బర్లు,మినుముల సాగుతో పప్పు దినుసుల అవసరాలు కూడా తీరుతాయని చెప్పారు.వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం,పరిష్కార మార్గాలు తెలుసుకోవాలన్నారు.మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని మరియు రసీదులు జాగ్రత్తగా భద్ర పరుచుకోవాలని ఆదికృత లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక నెంబర్ ను రైతులు తమ పేరు మరియు ఫోన్ నెంబర్ తో అనుసంధానం చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్యాల శాస్త్రవేత్తలు క్రాంతి కుమార్,కిషోర్ కుమార్,ఉద్యాన వన అధికారి మానస,వ్యవసాయ విస్తరణ అధికారులు శరత్ చంద్ర,కళ్యాణి,రైతులు పాల్గొన్నారు.





# గంగోత్రిని దర్శించుకున్న భక్తుల బృందం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),జూన్13:** చార్ ధామ్ యాత్రలో రెండవ దర్శనం నర్కుటి అబ్బ స్వామి, తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ,తూర్పాటి శివగోపాల్,నర్కుటి మద్దయ్యల ఆధ్వర్యంలో వారి భక్తుల బృందం తో శుక్రవారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఒక్క హిందు గంగోత్రి గంగాదేవిని ప్రతి ఒక్కరు దర్శించుకోవాలని కోరారు.ఈ పవిత్ర యాత్రలో తూర్పాటి పున్నం వెంకన్న ఆయన ధర్మపత్ని తూర్పాటి పద్మ,మిరియాల వెంకన్న,కొండపల్లి నరసింహ నర్కుటి,లక్ష్మీపతి,ఉర శివాజీ,తూర్పాటి శివగోపాల్, ఆయన ధర్మపత్ని తూర్పాటి వెంకటమ్మ,తూర్పాటి శీను,ఆయన ధర్మపత్ని తూర్పాటి ఉమాదేవి, ఆయన ధర్మపత్ని కొండపల్లి హేమలత, నర్కుటి మద్దయ్య ఆయన ధర్మపత్ని నర్కుటి స్వాతి, పస్తం సాంబ ఆయన ధర్మపత్ని పస్తం లక్ష్మీసార, తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్‌లో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

- **పత్రిక విలేకరులను సంజయ్,సిటీ కేబుల్ రాకేష్,మాజీ ఎంపిటిసిని,ఇతర నాయకులను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 13:** షాద్ నగర్ పట్టణంలో గత కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనముపై ప్రయానిస్తున్న సందర్భంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఆంధ్రజ్యోతి విలేకరి సంజయ్ ని వారి గృహములో,విట్యాల మాజీ ఎంపీటిసి దేవిఅన్యనాయక్ నీ శివరాం నాయక్ హాస్పిటల్లో మరియు రియల్ ఎస్టేట్ షాద్నగర్ అధ్యక్షుడు రాజు గౌడ్ ని వారి వద్దకు వెళ్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని ఆరాతీసి వారికి మనోధైర్యాని కల్పించి వైద్యని యొక్క సూచనలు పాటిస్తూ ఆరోగ్యాని జాగ్రత్తగా చూసుకోవాలనీ మనోధైర్యాని కల్పించారు. అలాగే సిటీ కేబుల్ రాకేష్ తండ్రి గారి అకాల మరణం పట్ల మరియు పట్టణంలోని విజయనగర్ కాలనీలోని చెన్నారెడ్డి తల్లిగారి అకాల మరణం పట్ల వారి ఇంట్టికి వెళ్లి మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారిని పరామర్శించారు.ఎమ్మెల్సి నవీన్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్స్ బీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్ రాజు,బిఎస్ సుధీర్, రఘునాథ్ యాదవ్, నరేష్, దినేష్ సాగర్, అజ్జు,అషు భూమ్,సుధీర్, మధు రాజు తదితరులు పరామర్శించారు.

# అహ్మదాబాద్‌లో జరిగిన ఘటన అత్యంత విషాదకరం

- **జెట్ట రమేష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు**



**తొలి అక్షరం/నందిగామ , జూన్ 13:** ఎంతోమంది వాళ్లకు తెలియకుండానే ప్రమాదవశాత్తు మృత్యు బారిన పడ్డారు. ఇది యావత్ భారతదేశానికి అత్యంత విషాదకరమైన రోజు. ఎన్నో ఆశలతో జీవితాన్ని కలగనుంటారు, అలాంటిది ఇలాంటి విషాదం వాళ్ల జీవితాన్ని నాశనం చేస్తుందని ఎవరు అనుకోరు. జెట్ట రమేష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ వార్త విని నా మనసు ఎంతో వేదనతో నిండిపోయింది. అంటూ ఒక్కరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు, పదిమంది విమాన సిబ్బంది, విమానం బయలుదేరిన కొద్ది క్షణాల్లోనే ఒక మెడికల్ కాలేజీ పై కూలిపోవడం, కాలేజీలోని కొంతమంది విద్యార్థులు క్షతగాత్రులవడం, కొంతమంది మరణించడం యావత్తు భారతావని లో దురదృష్టకరమైన సంఘటన. వాళ్ళ ఆత్మ శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నా. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సరైన చర్యలు తీసుకొని ఇక మునుముందు ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# బెల్లం విక్రయదారులతో బేరం..!

- **వ్యాపారుల నుంచి అక్రమ వసూళ్లు**
- **పట్టుకున్న బెల్లంలో ఎవరి వాటా ఎంత..?**
- **పెన్ను,గన్ను ఉన్నట్లు సోషల్ మీడియాలో చెక్కర్లు**
- **సంఘటనపై ఇంటలీజెన్స్ అధికారులు ఆరాతీస్తున్నట్లు సమాచారం..**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్13:** మండలంలోని ఓ గ్రామ పంచాయతీ శివారులో అక్రమంగా కారులో తరలిస్తున్న నల్ల బెల్లాన్ని ఓ శాఖకు చెందిన ఇద్దరు అధికారులు పట్టుకుని చేతి వాటం పొంది వదిలేసినట్లు విశ్వసనీయ సమాచారం.. నర్సింహులపేట మండలం అజ్మీరాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాలాల్ గుడి సమీపంలో రోడ్డు నుంచి కారులో నల్ల బెల్లం తరలిస్తున్నారనే సమాచారం తో అక్కడ ముందస్తుగానే మాటువేసి ఉన్న ఇద్దరు నిఘా అధికారులు కారును అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం..బెల్లం లోడుతో ఉన్న కారును సమీపంలోని రహస్య ప్రదేశంలోకి తీసుకెళ్ళి బెల్లం విక్రయ దారులతో బేరం కుదుర్చుకుని పెద్ద మొత్తంలో చేతి వాటం పొందినట్లు బెల్లం లోడుతో ఉన్న కారును వదిలేసినట్లు సమాచారం.అంతే కాకుండా విషయం తెలుసుకున్న ఓ విలేకరి ఘటన స్థలానికి చేరుకోవడంతో అతనికి కూడా డబ్బుల వాటా ఇచ్చినట్లు సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ లలో చక్కర్లు కొట్టడంతో వైరల్ గా మారింది.పట్టుకున్న నల్ల బెల్లం ఎంత..? పట్టుకున్నది ఎవరు..? బెల్లం వ్యాపారులతో కుదిరిన బేరం ఎంత..? అనే కోణంలో ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.దీనిపై ఎస్సై సురేష్‌ను వివరణ కోరగా అలాంటిదేమీ విషయం మా దృష్టికి రాలేదని తెలిపారు.

# తెలంగాణ జన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 13:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇచ్చి 250 గజాల ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ తో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రదర్శన చేసి జిల్లా అడిషనల్ కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం అందుకు అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని హామీ ఇవ్వడం జరిగింది . అనంతరం కమిటీ ఆధ్వర్యంలో రానున్న రోజులలో తెలంగాణ ప్రజల కోసం పార్టీ కృషి చేస్తుందని అధ్యక్షులు తెలపడం జరిగిందిఈ క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి . గంగసాని శ్రీనివాస్ రెడ్డి. ఉపాధ్యక్షులు డాక్టర్ నకిరేకంటి అశోక్. జిల్లా సహాయ కార్యదర్శి. మందాల బాలకృష్ణారెడ్డి. గంటోజు ఆంజనేయ చారి. జిల్లా నాయకులు మల్గ యాదయ్య. జమ్మి గిరిబాబు. బలిక నరసింహ. పాలడుగు నరేష్. గుండు గణేష్. మారేపల్లి పాండు. తదితరులు పాల్గొన్నారు

# సమాజాభివృద్ధికి మూలం విద్య

- **విద్యార్థులకు విద్యా సౌభాగ్యం**
- **విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి**
- **మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫార్ముల పంపిణీ**



**తొలి అక్షరం/కేశంపేట, జూన్ 13:** సమాజ అభివృద్ధికి మూలం విద్యేనని నమ్మే ప్రముఖ ప్రజాప్రతినిధి, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రత్యేక విద్యా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. మరియు విద్యార్థుల శిక్షణా సాధనాలైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, మరియు స్కూల్ యూనిఫార్ములు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించడంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూవిద్య ఎవరికి అయినా పునాదని. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యార్థులు ఎక్కువగా వెనుకబడిన తరగతులకు చెందిన వారని ఆమె అన్నారు. వారు బాగుపడాలి అంటే పాఠ్య వనరులు, ప్రోత్సాహం, తగిన శిక్షణ అవసరమని ఆమె అన్నారు. ఈ చిన్నపాటి కృషి వారి భవిష్యత్ నిర్మాణానికి కొంత తోడ్పడాలని నా ఆశ అని ఆమె తెలిపారు. చిన్నారి హక్కు చదువు అని, చదువు వృద్ధికి అడ్డుగా ఉండకూడదు అని పేర్కొన్నారు.అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లోని పరిస్థితులు మెరుగయ్యాయని, ఉపాధ్యాయుల కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిఒక్కరు ఒక అడుగు వేస్తేనే సమాజం ముందుకు సాగుతుందని ఆమె అన్నారు. రాజకీయ నాయకులు కేవలం పదవుల్లో మాత్రమే కాకుండా, పదవికి ముందు మరియు తరువాత కూడా సేవా దృక్పథంతో ఉండాలి అంటూ సమాజ సేవ పట్ల తన అంకితభావాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఏంఈఓ చంద్ర శేఖర్, ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు విద్యావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీతారామ్, అపర్ణ, స్వప్న, లోకేశ్వరి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి, అనసూయ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ దివ్య సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యావతి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులతల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యా సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా వారి భావోద్వేగాలను పంచుకుంటూ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి లను కృతజ్ఞతలతో సత్కరించారు.



# విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం

- **మెడికల్ విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరం**
- **కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుర్పాటి వెంకటేష్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 13:** అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుర్పాటి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు.చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 13:** రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలోని రఘురామ మినీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన రాపోలు ఎల్లయ్య ఎల్లమ్మ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలోటిఆర్ఎస్ నాయకులుమాజీ సర్పంచ్ (జనంపల్లి)పోషబోయిన మల్లేశం వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డితెలంగాణ ఉద్యమ నాయకులు టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ సార్ మాజీ ఎంపీటీసీసాల్వేరు అశోక్ నాయకులు బద్దుల రమేష్ పి .మహేందర్ రెడ్డి ఎడ్ల .నరేందర్ రెడ్డి

# నిరుపేద కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం

- **అందించిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 13:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గుర్రం నరసింహ- సునీత భార్యాభర్తలు ఒకే రోజు మరణించడం తో ఈరోజు (13/6/2025) దశదిన కార్యక్రమానికి హాజరై తల్లితండ్రు లను కోల్పోయిన చిన్నారులను బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఇంద్రపాలనగరం యువ నాయకులు గర్దాస్ విక్రమ్

# టిపిసిసి ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**తొలి అక్షరం/కాజీపేట:** టిపిసిసి ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన నమిండ్ల శ్రీనివాస్‌ను కాజీపేట మండలం 45 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిగూడెం మాజీ సర్పంచ్ చిలుకూరి భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముచ్చు సాంబయ్య, బత్తిని బాబు మరియు ఇల్లందుల సంతోష్, హన్మకొండ మండల ప్రధాన కార్యదర్శి హరి చందర్ పాల్గొన్నారు.



# విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం

- మెడికల్ విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరం
- షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జి. బోరయ్య



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 13:** అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు. చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# విమాన ప్రమాద మృతులకు చిన్నారుల నివాళి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 13:** గురువారం మధ్యాహ్నం జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద మృతులకు చిన్నారులు క్రొవ్వొత్తులతో నివాళు లర్పించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ 9వ. వార్డు బిసి కాలనీలో జరిగిన ఈ నివాళి కార్యక్రమంలో చంద్రలేఖ రామరాజు మాట్లాడుతూ విమాన ప్రమాదం పట్ల తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఎన్నో ఆశలు ఆశయాలతో ప్రయాణిస్తున్న వారి జీవితాలు అర్ధాంతరంగా ముగియడం దురదృష్టకరమన్నారు. టేకాఫ్ సమయంలో విమానంలో సాంకేతిక సమస్యతో మెడికల్ కాలేజీపై కూలడంతో వైద్య విద్యార్థులు కూడా మరణించడం బాధ కలిగించిందన్నారు. ఇకముందు ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా విమాన తయారీ సంస్థలు టెక్నాలజీని అభివృద్ధి చేసుకోవాలన్నారు. చిన్నారులు రమ్యశ్రీ, మాన్విత రెడ్డి, రిత్విక్ రామరాజు, మృదుల, సాయిశ్రీ, అంజూమ్, యశ్వంత్, గౌతమ్, అజీమ్ వర్శిత, మాధవి, శాన్వి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 13:** తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఐ.డి.ఓ.సి లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె. వీరబ్రహ్మచారీ లతో కలిసి యోగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, ఇది శారీరక మానసిక సంక్షేమానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రావణ్ కుమార్,డి వై ఎస్ ఓ జ్యోతి యోగా ఇన్స్ట్రక్టర్ డా"హేమా సుందర్,కమల్, పావని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మంత్రిని కలిసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 13:** మాదిగ సామాజిక వర్గానికి చెందిన నూతన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి వారికి శు భాకాంక్షలు తెలిపి ముం దు ముందుమరెన్నో పెద్ద పదవులు పొందాలని, జాతి గౌరవాన్ని కాపా డాలని కొనియాడారు.

# ఘనంగా 'బడి బాట కార్యక్రమం

- విద్యార్థులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా: మంత్రి సీతక్క అక్షరాభ్యాసం





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 13:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎంపీయుపిఎస్ కొత్తగూడ పాఠశాలలో శుక్రవారం బడి బాట' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, వైభవంగా జరిగింది. విద్యార్థుల్లో విద్యాభివృద్ధికి బలమైన పునాది వేసే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులతో కలిసి అక్షరాభ్యాసం చేయించి, వారికి ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుకోవాలి. ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి 'బడి బాట'లో భాగస్వాములవ్వాలి" అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, బాలల భవిష్యత్తుకు అవి ఎంతగానో తోడ్పడతాయని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచినటువంటి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ని అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి ని ఈ సందర్భంగా అభినందించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, "ప్రతి పాఠశాల నూతన విద్యా రంగ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులకు బలమైన పునాది వేయాలి" అని ఉద్ఘాటించారు. అధికారులు సమష్టిగా, సమన్వయంతో పనిచేసి విద్యా నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా విద్యాశాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి,ఆర్డీవో కృష్ణవేణి, ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మి నారాయణ, రమాదేవి, ఎంపీ యుపిఎస్ కొత్తగూడ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు లలిత, ఉపాధ్యాయ బృందం, ఎం ఆర్ సి సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో అభ్యసనం పట్ల స్ఫూర్తిని నింపింది. తల్లిదండ్రుల అశేష భాగస్వామ్యం, సమగ్ర అధికారుల సమన్వ యంఈ 'బడి బాట' కార్యక్రమానికి సరికొత్త వెలుగును అందించాయి.

# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 13:** హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుందని జిల్లా యువజన క్రీడల అధికారి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలి పారు. 2025-26 విద్యా సంవత్సరంకు గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 15 వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొనుటకు అవకాశం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఈనెల 16 నుంచి 19 వరకు మండల స్థాయి, 23 నుంచి 26 వరకు జిల్లా స్థాయి, జూలై 1 నుంచి 5 వరకు రాష్ట్ర స్థాయిలో ఎంపిక పోటీలు ఉంటాయని చెప్పారు. హకీంపేటలో 20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు, కరీంనగర్లో 20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు, ఆదిలాబాద్లో 20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు ఉండగా మొత్తం 120 సీట్ల భర్తీకి ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. తేది. 01-09-2016 నుంచి తేది. 30-08-2017 మధ్య జన్మించి 8 నుంచి 9 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు tgss.telangana.gov.in వెబ్సైట్లో వివ రాలు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు డీవైఎస్వో జ్యోతి(94406 30681)ను సంప్రదించాలన్నారు.

# అసంక్రమణ వ్యాధులపై జిల్లా వైద్యాధికారి సమీక్ష



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 13:** శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అసంక్రమణ వ్యాధులపై పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్ లతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరములు పైబడిన ప్రజలందరికీ రక్తపోటు, డయాబెటిక్ వ్యాధుల స్క్రీనింగ్ చేసి ఎవరైనా నిర్ధారించబడితే వారికి ప్రతి క్రమం తప్పకుండా మందులను వాడివ్వాలని పేర్కొంటూ, టెలి మానస్ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా కౌన్సిలింగ్ చికిత్సలను అందించాలని తెలిపారు. అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆబా కార్డులను విరివిగా జనరేట్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు జిల్లా ఉపమాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, ఎన్ హెచ్ ఎం డి డి ఎం సౌమిత్, సూపర్వైజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాబాద్ జిల్లా 3వ మహాసభల లోగో ఆవిష్కరణ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 13:** జూలై 5 6 తేదీల్లో కురవి మండల కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా 3వ మహాసభల "లోగో" ను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. కురవి మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో జిల్లా మహాసభల లోగో ను ఆవిష్కరించిన సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను విస్తరింప చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు,సంక్షేమ ఫలాలు పేదలకు అందే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవడానికి, చురుకైన నాయకత్వాన్ని ఎంపిక చేసుకోవడానికి జరిగే మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుడమ వెంకన్న, దూది కట్ల సారయ్య, కన్నె వెంకన్న ,కలగూర నాగరాజు,ఇరుగు సుగుణ,నిలుగొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ నాయకులు

- ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శివ శంకర్ మాట్లాడుతూ




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 13:** నూతనంగా విద్యాసంవత్సరంలో అడుగు పెడుతున్న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు...ఏదైతే ఎస్ఎఫ్ఐ యొక్క నినాదం ఉందో చదువు మరియు పోరడు హా విధంగా విద్యార్థులకు చదువుకుంటూ వారికీ ఏ సమస్యలు వచ్చిన పోరాడాలి అని వారు అన్నారు హా పోరాటం లో విద్యార్థులకు ఎప్పుడు ఎస్ఎఫ్ఐ అడంగ ఉంటుంది అని వారు అన్నారు. ఎస్ఎఫ్ఐ అనేది కేవలం ఒక విద్యార్థి సంస్థ మాత్రమే కాదుబీ ఇది ఒక ఉద్యమం, ఒక భావజాలం, మరియు సామాజిక మార్పు కోసం నడిచే ఒక వేదిక. ఈ సంస్థ విద్యను అందరికీ అందుబాటులో ఉండే హక్కుగా భావిస్తుంది మరియు ఫీజుల పెంపు, విద్యా సంస్థల వాణిజ్యీకరణ, మరియు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిలబడుతుంది. అలాగే, కులం, మతం, లింగం ఆధారంగా వివక్షను ఎదిరిస్తూ, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం కృషి చేస్తుంది. మీరు ఎస్ఎఫ్ఐ లో భాగమైనప్పుడు, మీరు కేవలం ఒక సభ్యుడు కాదుబీ మీరు సమాజంలో మార్పు తీసుకురాగల శక్తిగా మారతారు. ఎస్ఎఫ్ఐ మీ గొంతుకు బలాన్ని ఇస్తుంది మరియు మీ హక్కుల కోసం పోరాడేందుకు ఒక వేదికను అందిస్తుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐ డివిజన్ కమిటీ సభ్యులు అశోక్, వినయ్, మహేందర్,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విధేయత.. సామాజిక సమీకరణాలకు పట్టం

- కొత్తూరు మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నేత శివ శంకర్ గౌడ్
- మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించిన శివశంకర్ గౌడ్



**తొలి అక్షరం/కొత్తూరు, జూన్ 13:** వాకిటి శ్రీహరి విద్యార్థి దశలో యూత్ కాంగ్రెస్లో చేరినప్పటి నుంచి ఆ పార్టీలోనే కొనసాగారనీ సుదీర్ఘకాలంగా పార్టీకి విధేయుడిగా ముద్రపడిన ఆయనకు సామాజిక సమీకరణాలు తోడై ఆయన సేవలకు మంత్రి పదవి దక్కిందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నేత ముంచనపల్లి శివశంకర్ గౌడ్ ప్రశంసించారు. శుక్రవారం మంత్రి వాకిటి శ్రీహరిని రాజధానిలో కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. నూతన మంత్రి పదవిని చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో మంచి సాన్నిహిత్యం ఉందనీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను మక్తల్ నియోజకవర్గంలో విజయవంతం చేసి ప్రశంసలు పొందారన్నారు. దీంతో పాటు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన క్రమంలో మంత్రివర్గంలో బీసీలకు, అందులోనూ ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారికి చోటు కల్పించాలన్న డిమాండ్ ఉండటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులు పుష్కలంగా అందించడం జరిగిందన్నారు. లోక్సభ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ సైతం ముదిరాజ్ కు మంత్రి పదవి ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారనీ రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన ఎమ్మెల్యేలలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే శ్రీహరి ఒక్కరే కాగా.. విధేయత, సామాజిక సమీకరణాలు ఆయనకు కలిసి వచ్చాయని.. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని శివ శంకర్ గౌడ్ అభినందించారు. వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆయన తనకు ఒక మంచి మిత్రులని పేర్కొన్నారు.

# పుస్తకాలే మన అభివృద్ధి పునాదులు

**• షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”**

**• గ్రంథాలయానికి ఎమ్మెల్యే చేతులు మీదుగా రూ. 25 వేల విలువైన పుస్తకాల వితరణ**

**• ఎమ్మెల్యే శంకర్‌కు ధన్యవాదాలు తెలిపిన గ్రంథాలయ కమిటీ చైర్మన్ లయన్ మదన్మోహన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 13:** మంచి పుస్తకాలు మన ఆలోచన పరిధిని పెంచుతాయనీ మంచి ఆలోచనలు కలిగిస్తాయనీ మంచి ఆలోచనలు సమాజంపై మంచి ప్రభావాన్ని చూపుతాయనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో గ్రేడ్ వన్ గ్రంథాలయ శాఖకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా రూ. 25 వేల విలువైన అవసరమైన పుస్తకాలను గ్రంథాలయానికి ఉచితంగా అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లయన్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కే చెన్నయ్య, రాష్ట్ర గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘునాయక్, గ్రంథాల అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ..ప్రపంచాన్ని శాసిస్తున్న అభివృద్ధి చెందిన దేశాల్లో పుస్తక పఠనం చేసేవారి సంఖ్య ఎక్కువనీ పఠనం వల్ల ఒత్తిడి దరి చేరదని, ఆయుష్షు పెరుగుతుందని పరిశోధనల్లో తేలిందన్నారు. కానీ నేటి యువత, విద్యార్థులు స్మార్ట్ ఫోన్ మాయలో పడి పుస్తక పఠనాన్ని అటకెక్కిస్తోందనీ కానీ పుస్తకాలు జ్ఞాన ప్రదాతలని, నిజమైన నేస్తాలని తెలుసుకోవాలన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ.. పుస్తకాలు చదివే అలవాటున్న వాళ్లలో సామాజిక స్పృహ మెండుగా ఉంటుందనీ పుస్తక పఠనం వల్ల పద సంపద పెరుగుతుందని ప్రముఖ రచయితల అభిప్రాయం అన్నారు. పఠనం వల్ల జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుందనీ మెదడు చురుగ్గా పని చేయాలని కోరుకుంటే పుస్తకాలతో స్నేహం చేయాలన్నారు. గ్రంథాలయ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాలయ అభివృద్ధి కోసం 25 వేల విలువైన పుస్తకాలు ఉచితంగా ఎమ్మెల్యే సొంతంగా అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రపంచంలో అద్భుతాలు చేసిన వారంతా దాదాపు పుస్తకాల ప్రేమికులేనని చరిత్రలో విజయాలు సాధించిన వారంతా పుస్తకాల ప్రియులేనని అన్నారు. సంపన్నుడైన నిరక్షరాస్యుడి కంటే చదువుకున్న పేదవాడు గొప్పవాడని పెద్దలు చెప్తారనీ జ్ఞానాన్ని ఆర్జించడం వ్యక్తి విధి అని తెలిపారు. గ్రంథాల అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి క్యాసెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. జ్ఞానాన్ని సముపార్జించాలంటే పుస్తకాలు చదవాలనీ పుస్తకాలు, మేగజైన్లు, దిన పత్రికలు ఇలా జ్ఞానాన్ని అందించే అన్నింటిని చదవడం అలవాటు చేసుకోవాలనీ పఠనానికి నిజమైన అర్థం అదే అని మంచి పుస్తకాలనే ఎంపిక చేసుకుని చదవాలనీ మన విజ్ఞానాన్ని పెంచే, నైతికతను ఇనుమడింపజేసే పుస్తకాలను చదవాలన్నారు. నవలలు, కథల పుస్తకాలు, చరిత్ర గ్రంథాలు, శాస్త్ర పరిశోధనలు, జీవిత చరిత్రలు ఇలా వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను తరచూ చదవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లయన్ మదన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్యాసెట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నక్క బాలరాజ్, వీరేశం, కోశాధికారి రవి గౌడ్, సహాయ కోశాధికారి కత్తి చంద్రశేఖర అప్ప, జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్, డైరెక్టర్లు శివరాములు యాదవ్, ఆలోని పల్లి రాజు, రవి నాయక్, జుట్టు అనిల్, కృష్ణారెడ్డి, అనిల్ యాదవ్, సింగపాగ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో గొప్పగా బ్రతకాలి

**• కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు**

**• విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం పూర్వజన్మ సుకృతం**

**• షాద్ నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 13:** విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తులో అంధకారం తొలగిపోతుందని, మంచి చెడుల గురించి విచక్షణ జ్ఞానం పెరుగుతుందని, ఇతరుల పట్ల గౌరవంగా మెలగడం సాధ్యమవుతుందని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని షాద్ నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడి కూడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డు రతన్ కాలనీలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఏర్పాటుచేసిన విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన బాల బాలికలకు నేడు అక్షరాభ్యాసం చేయించడం చాలా సంతోషంగా ఉందని, నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి, భవిష్యత్తులో గొప్పగా బతకాలని ఆమె ఆకాంక్షించారు. అక్షరాభ్యాస కార్యక్రమం పండుగ వాతావరణంలా జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మెరుగయ్యాయని నడికుడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, అంజు బై టీచర్, సమంత టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 15న యానాదుల ఆత్మగౌరవ సభ

**తొలి అక్షరం/తార్నాక:** తెలంగాణ రాష్ట్రంలో 20 వేల పైగా ఉన్న యానాదుల సంక్షేమం అభివృద్ధి ఐక్యత కోసం యానాదుల ఆత్మగౌరవ సభ ఈ నెల 15న తార్నాక మెట్టుగూడ రైల్వే ఆఫీసర్స్ క్లబ్లో నిర్వహిస్తున్నామని తెలంగాణ స్టేట్ యానాది స్ (గిరిజన) వెల్ఫేర్ అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం మల్లాపూర్ లోని అసోసియేషన్ కార్యాలయంలో అ సంస్థ ప్రతినిధులు సాంబశివరావు, చిన్న శేషాద్రి, శ్రీనివాసులు హాజరై యానాదుల ఆత్మగౌరవ సభ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు. యానాదుల సంక్షేమం కోసం అసోసియేషన్ పాటుపడుతుందని తెలిపారు. దీనిలో భాగంగా 15న ఆదివారం సభతో పాటు జనరల్ బాడీ మీటింగ్, ఫ్యామిలీ గెట్ టుగెదర్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షెడ్యూల్ ట్రైబల్స్ నేషనల్ కమిషన్ మెంబర్ హుస్సేన్, ఐఏఎస్ అధికారులు ఈ శ్రీధర్, ఏ సారథి, షెడ్యూల్ షెడ్యూల్ ట్రైబ్స్ ప్రతినిధి ఆంజనేయులు హాజరవుతున్నారని చెప్పారు. సంక్షేమం కోరే యానాదులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు రమణ పాల్గొన్నారు.



# మంత్రి వాకిటి శ్రీహరి భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలి

**• షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**• మంత్రి శ్రీహరిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 13:** తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆకాంక్షించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గంలో చేరి ప్రమాణ స్వీకారం చేసిన విషయం విదితమే. తాజాగా రాష్ట్రంలో నూతన మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరికి క్రీడా, యువజన, మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖలు కేటాయించడం హర్షించదగ్గ విషయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. 30 సంవత్సరాలుగా శ్రీహరి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్నందువల్ల సామాన్యమైన వ్యక్తి శ్రీహరికి మంత్రి పదవి రావడం మక్తల్ నియోజకవర్గంతో పాటు యావత్తు రాష్ట్రమంతా ప్రజలు సంతోషంతో ఉన్నారన్నారు. నూతనంగా మంత్రి పదవి చేపట్టినటువంటి వాకిటి శ్రీహరికి రాబోయే రోజుల్లో కేటాయించిన శాఖలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించి మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ముదిరాజుల ముద్దుబిడ్డగా పేరుగాంచిన శ్రీహరికి సామాజిక న్యాయం దక్కిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అందరికీ సమన్యాయం చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక పాఠశాల నందు అక్షర అభ్యాసం కార్యక్రమం

**తొలి అక్షరం/మల్దకల్/గద్వాల/జూన్ 13:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో,గల ప్రాథమిక పాఠశాలలో నేడు ఒకటవ తరగతిలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం,అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా చిన్నారులకు తొలి విద్యాభ్యాసం,ప్రారంభం అవుతున్న సందర్భంగా ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,తల్లి దండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. పిల్లలకు మొదటిసారి హత్తుగా అక్షరాలు పలికించుతూ “స్కూల్ అంటే దేవాలయం లాంటిది”అనే సందేశాన్ని అందించారు. ప్రధానోపాధ్యాయులు నల్లన్న మాట్లాడుతూ,పిల్లలకు మూర్తిమత్వ భావాలు కల్పించడంలో పాఠశాల గురువుల పాత్ర అత్యంత కీలకమైనది. చిన్ననాటి అలవాట్లే పెద్ద జీవితానికి బేస్ అవుతాయి. అని వివరించారు. ఉపాధ్యాయులు బుచ్చన్న మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం నిర్వహించే అక్షరాభ్యాస కార్యక్రమం, వల్ల పిల్లల్లో సృజనాత్మకత,నేర్చుకునే తపన పెరుగుతుంది. ఇది వారి జీవితానికి మంచి ఆరంభం, అని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు వెంకటేశ్వరమ్మ,సువర్ణమ్మ మాట్లాడుతూ,చిన్న శిశువుల,కు అంగన్వాడీ కేంద్రాల ద్వారానే మూర్తిమత్వ భావాలు అలవాటయ్యేలా మేము శ్రద్ధ తీసుకుంటున్నాం,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లన్న,బుచ్చన్న,అరుణకుమారి, అంగన్వాడీ టీచర్లు,చిన్నారుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ మహిళ మృతి

**తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 13:** మనస్తాపంతో పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసిన దంపతుల్లో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు... శివ్వంపేటలోని ఓ పోతులబొగుడ గ్రామానికి చెందిన శివకుమార్ శోభ దంపతులు ఇటీవల తమ కుమార్తె వివాహ విషయంలో మనస్తాపం చెందిన ఈనెల 3న సాయంత్రం ఏడుపాయల సమీపంలో పురుగు మందు సేవించారు. ఇద్దరిని గాంధీ ఆస్పత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 4న రాత్రి శివకుమార్(44) మృతి చెందాడు. కాగా అప్పటి నుండి చికిత్స పొందిన శోభ(36) గురువారం రాత్రి సమయంలో మృతి చెందింది. శుక్రవారం కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఎస్కార్ట్ నుంచి తప్పించుకున్న నిందితుడు అరెస్ట్

**తొలి అక్షరం/కాజీపేట:** ఎస్కార్ట్ నుంచి తప్పించుకున్న నిందితున్ని కాజీపేట పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన జరిగింది. కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కడిపికొండకు చెందిన కట్కూరి సాయికుమార్ ఇటీవల పట్టణంలో ద్విచక్ర వాహనం దొంగతనానికి పాల్పడి పోలీసులకు పట్టుబడినట్లు తెలిపారు. నిందితుడు అపహరించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకున్నామన్నారు. బుధవారం నిందితుడు సాయికుమార్‌ను కోర్టులో హాజరు పరిచేందుకు ఎస్కార్ట్ సిబ్బందితో వైద్య పరీక్షలకు ఎంజీఎం దావకాన కు పంపించామని నిందితుడు సాయికుమార్ ఎస్కార్ట్ పోలీసుల కళ్ళు కప్పి పారిపోయాడని చెప్పారు. నిందితుడు సాయికుమార్ ను తిరిగి శుక్రవారం తన ఇంటిలో అరెస్టు చేశామని సీఐ వివరించారు.

# గ్రామదేవతల ప్రాణ ప్రతిష్ట

**తొలి అక్షరం/రాయికల్ జూన్ 13:** తాట్లవాయి గ్రామంలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యం డీజే దాప్పు చెప్పుల్ల నడుమ ఘనంగా గ్రామ దేవత అయినా ఈ మహాలక్ష్మి. 5 చేతుల పోచమ్మ అరెల్లి నాయకురాలు అమ్మవార్ల ప్రతిష్ట చేసిప్రతి ఇంటి నుండీ బోనాల పండగ నిర్వహించడం జరిగింది ఈ ఇట్టి విగ్రహ దాతలు మేడం సత్తయ్య చిట్యాల గంగాధర్ రంజిత్ గార్లను గ్రామస్తులు అభినందించారు కార్యక్రమం అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు రాజేందర్. తిరుపతి. తిరుపతి. అజయ్. గంగారాం. గంగాధర్. శ్రీనివాస్. శెంకర్ గ్రామప్రజలు. మహిపాల్. శ్రీనివాస్ సత్యం సురేష్. గంగాధర్. మహేష్. అంజిత్ రాజు చెంద్రయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బస్టాండ్‌లో మాత శిశు గది షి రూమ్ శాశ్వతం




**తొలి అక్షరం/కాళేశ్వరం, జూన్ 13 :** సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం తాత్కాలిక బస్టాండ్‌లో షీ రూమ్ (సానిటరీ హైజిన్ ఎంపవర్ మెంట్), మాతా శిశు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వచ్చే మహిళలు, బాలింతల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన షీ, మాతా శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాళేశ్వరంలోని శాశ్వత బస్ స్టాండ్ కు మార్చినట్లు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం బస్ స్టాండ్‌లో షీ, మాతా శిశు కేంద్రం ఏర్పాటుపై ఒక ప్రకటన జారీ చేశారు. కాళేశ్వరం వచ్చే మహిళలకు బస్ స్టాండ్ లో షీ, మాతా శిశు కేంద్రం రూములు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. షీ రూమును, బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని మహిళలు, పాలిచ్చే తల్లులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# అన్నారం యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**- యూత్ అధ్యక్షుడు పంచిక మహేష్**

**తొలి అక్షరం/మహదేవపూర్ , జూన్13:** ఈరోజు మహదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో మాజీ సర్పంచ్ పానం రాజబాబు చిన్నమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో యూత్ సహాయంగా రైస్ బ్యాగ్,నూనె క్యాన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మా యూత్ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని వారికి మనోధైర్యాన్ని కల్పించి యూత్ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు పంచిక మహేష్, వైస్ ప్రెసిడెంట్ బోగి దేవరాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నీర్ల ప్రభాకర్, కార్యదర్శి మంచినీళ్ల శ్రీకాంత్,కార్యదర్శి నల్ల భూగ శశి కుమార్,యూత్ రిపోర్టర్ కోరితే రవితేజ,బోగిరి మహేష్. ఎస్ డి సల్మాన్, ఉదయ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# బడిబాటలో విద్యార్థుల నమోదు పెరిగేనా..?

- "బడిబాట" కార్యక్రమం విజయవంతం అవుతుందా?
- మొక్కు బడిగా బడిబాట కార్యక్రమం కావొద్దు
- ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ పాఠశాల మనుగడకు స్థానిక సహకారం పూర్తిగా ఉండాలి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్13:** వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం అయ్యాయి ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలలో గతంలో కంటే ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమో శాతం అనుకున్న స్థాయిలో ఎక్కువ అవుతుందనే ఆశాభావంతో విద్యాశాఖ ఉపాధ్యాయ వర్గాలు ఉన్నాయి ఈనెల ఆరో తారీకు నుండి నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు చురుగ్గా పాల్గొంటూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే దిశగా విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకతను గుర్తించేలా ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులతో తల్లిదండ్రులతో సమావేశమై స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు నాణ్యమైన విద్యాబోధనకు భరోసా ఇస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి ముందుకు వస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసుకునే బడి ఈడు పిల్లలు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరేలా స్థానికంగా ఉన్నటువంటి అన్ని వర్గాల వారి సహకారంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలకు ఆవశ్యకతను గుర్తించాల్సి ఉంది క్రమంగా విద్యార్థుల నమోదు శాతాన్ని కూడా పెంచాల్సి ఉంది.

**జోరు అందుకున్న బడిబాట కార్యక్రమం:**

ఈ నెల పందొమ్మిది తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల ప్రకారం విద్యార్థుల తల్లిదండ్రుల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు సమావేశాన్ని నిర్వహిస్తున్నారు ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకతను గుర్తించే విధంగా కార్యక్రమాలను చేపడుతూ ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతను వివరిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.స్థానికంగా ఉన్న యువజన సంఘాలు అంగన్వాడి కేంద్రాలు పరిసర సంబంధిత ప్రాంతాల్లోని బడి ఈడు పిల్లలు గుర్తించి తప్పనిసరిగా ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలో నమోదయ్యేలా విద్యార్థుల తల్లిదండ్రు లతో నిరంతరం సమావేశం అవుతున్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికే విద్యార్థులు నమోదు జరుగుతున్నది.

**ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకతను గుర్తించాలి:**



గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఉచిత విద్య సౌకర్యాలు ఉన్నాయి.మౌలిక వసతులతో కూడినటువంటి శానిటేషన్ వ్యవస్థ మంచినీటి సౌకర్యం ఉచిత నాణ్యమైన ఇంగ్లీష్ తెలుగు మాధ్యమాల్లో విద్యా బోధన పాటు ఏకరూప దుస్తులు నోటు పుస్తకాలు పాఠ్యపుస్తకాలు ఇప్పటికే పాఠశాలలకు తగినన్ని రావడం జరిగింది.మధ్యాహ్న భోజనం పై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు పౌష్టిక విలువలతో కూడినటువంటి మధ్యాహ్న భోజనానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు.ఇప్పటికే ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం క్యాలెండర్ ను విడుదల చేయడం జరిగింది ఆ ప్రకారంగా పాఠశాల నిర్వహణ జరగనున్నది.

**సాంకేతిక పరిజ్ఞానంతో విషయ బోధనా అభ్యసనం:**

ఆధునికత పరిజ్ఞానంకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో విషయ బోధనలో సాంకేతికతను ఉపయోగించుకునే విధంగా తరగతి గదులలో ఇంటరాక్ట్ ఫ్లాట్ ఫైనల్ ను అమర్చడం జరిగింది. కంప్యూటర్ శిక్షణ విద్యా బోధనతో పాటు డిజిటల్ విద్యాబోధన క్రీడలకు ప్రాధాన్యతను ఇచ్చే విధంగా అవసరమైన అన్ని ఆట వస్తువులను కొనుగోలు చేయడం జరిగింది.అంతేకాకుండా మెరుగైన బోధన అభ్యసన కు బోధనలో అవసరమైన విజ్ఞానాన్ని ఉపయోగించుకునేందుకు అన్ని తరగతుల విషయ బోధనా ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది. విద్యార్థుల బోధన అభ్యసన మెరుగుపరచడానికి కావలసిన శాస్త్ర సాంకేతిక వినియోగించుకునే తీరును ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవశ్యకతను తగినంతగా ఉపయోగించుకునేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడ్డాయి అని ఉపాధ్యాయ వర్గాలు అనుకుంటున్నాయి.అత్యధికంగా బోధనభ్యాసంలో సాంకేతికతను ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టడంతో ప్రభుత్వ పాఠశాల వైపు విద్యార్థులు తల్లిదండ్రులు ఆసక్తిని చూపడం గమనార్హం.ఏది ఏమైనా తరగతి గదికి తగినంతగా విద్యార్థుల నమోదు ఉండడా నికి బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కాకుండా క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల నిర్వహణలో స్థానికంగా ఉన్న తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో అధికంగా విద్యార్థులు నమోదుకు కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. - (దాడిశెట్టి)

# యోగాతో మానసిక ప్రశాంతత

- తొర్రూర్ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.కిరణ్ కుమార్
- తొర్రూర్ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్13:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తొర్రూర్ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.కిరణ్ కుమార్ నేతృత్వంలో శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది, రోగుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

**ఆవేశం,ఆక్రోశం,కోపం జయించడంలో యోగా పాత్ర:**

ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ ఆవేశం, ఆక్రోశం, క్షణికావేశం, కోపం, నిస్పృహ, నిరాశ వంటి మానసిక రుగ్మతలను జయించడంలో యోగా, ప్రాణాయామం, ధ్యానం ఎలా ఉపయోగపడతాయో వివరించారు.ఈ అంశాలపై




కూలంకషంగా చర్చించి, వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా కలిగే ప్రయోజనాలను స్పష్టం చేశారు.

**ఆచరణాత్మక యోగా అభ్యాసం:**

కేవలం సిద్ధాంతపరమైన వివరణలతో ఆగకుండా, డాక్టర్ కిరణ్ కుమార్,సిబ్బంది,రోగులతో కలిసి ధ్యానం, ప్రాణాయామం, యోగా అభ్యాసం చేయించారు. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, తద్వారా అనేక రుగ్మతలను దరి చేరకుండా నివారించవచ్చని నొక్కి చెప్పారు.

**శాసన సభ్యురాలికి యోగా దినోత్సవ ఆహ్వానం:**

డాక్టర్ పి. కిరణ్ కుమార్ స్థానిక పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ని కలిశారు.11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాముఖ్యతను వారికి వివరించారు.

**భారీ యోగా కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి:**

ఈ నెల 21న జరగబోయే భారీ యోగా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా డాక్టర్ కిరణ్ కుమార్ శాసన సభ్యురాలిని ఆహ్వానించారు.దీనికి శాసన సభ్యురాలు సానుకూలంగా స్పందించి, తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ అవగాహనలో యోగా శిక్షకులు మురళీకృష్ణ, స్పందన లతో పాటు వైద్యులు ప్రియాంక, మానస, నందన పాల్గొన్నారు.

## కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**తొలి అక్షరం/మహా ముత్తారం,జూన్ 13:** మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పర్యటిస్తూ పలు కుటుంబాలను పరామర్శించారు. నర్సింగ పూర్ గ్రామంలో కరెడ్ల సాంబయ్య మరణించగ వారి కుటుంబాన్ని కోనంపేట గ్రామంలో మడప సమ్మయ్య భార్య సారక్క మరణించగా వారి కుటుంబాన్ని మరియు మహాముత్తారం గ్రామంలో మాజీ సర్పంచ్ గావిడి సమ్మయ్య మరియు కట్ల పోచయ్య లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను, కొర్లకుంటలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కీటక జనిత వ్యాధుల నివారణకు సమన్వయ చర్యలు చేపట్టాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్13:** వర్షాకాలం ప్రారంభమవు తున్న నేపథ్యంలో కీటక జనిత వ్యాధుల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కీటక జనిత వ్యాధులపై నిర్వహించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు.

**కలెక్టర్ ఆదేశాలు: అప్రమత్తత, నివారణా చర్యలు తప్పనిసరి:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖతో పాటు అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని మలేరియా, డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు.ఆమె తన ఆదేశాలలో ముఖ్యంగా ఈ క్రింది అంశాలను నొక్కి చెప్పారు.

**అవగాహన కార్యక్రమాలు:**

గత అనుభవాల దృష్ట్యా వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**యాంటీ లార్వల్ ఆపరేషన్లు:**

నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ముందస్తు చర్యలుగా యాంటీ లార్వల్ ఆపరేషన్లు చేపట్టాలి.మురికి నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయాలి.తాత్కాలిక నీటి నిల్వ ప్రదేశాలలో గంబుషియా చేపలను వదలాలి. మునిసిపల్,పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లు చేపట్టాలి.

**వైద్య శిబిరాలు:**

వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో విస్తృతంగా వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలను వ్యాధుల పట్ల అప్రమత్తం చేయాలి.

**జ్వర సర్వే,రక్త నమూన సేకరణ:**

మలేరియా,డెంగ్యూ వ్యాధులు నమోదైన ప్రాంతాలలో ఇంటింటి జ్వర సర్వే చేపట్టి, జ్వర పీడితుల నుండి రక్త నమూనాలను సేకరించి తక్షణ వైద్య చికిత్సలు అందించాలి.

**పట్టణ,మున్సిపల్ కార్పోరేషన్లలో కార్యాచరణ:**

పట్టణ,మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో కలిసి నిర్దిష్ట కార్యాచరణను రూపొందించుకొని వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలి.

**సంక్షేమ వసతి గృహాలు:**

సంక్షేమ శాఖ వసతి గృహాలలో కూడా జ్వరాల నివారణకు వైద్య శిబిరాలు నిర్వహించాలి.

**ప్రజలకు విజ్ఞప్తి:**



ప్రజలు కూడా వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతను పాటించి వ్యాధుల నుండి రక్షణ పొందాలని కలెక్టర్ కోరారు.

**జిల్లా వైద్యాధికారి సూచనలు:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ.....ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు వ్యాధుల పట్ల ఆరోగ్య విద్య బోధించడం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. దోమలు పుట్టకుండా,కుట్టకుండా సంబంధిత శాఖల సిబ్బందులతో సమన్వయం చేసుకొని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే నిర్వహించి నీటి నిల్వలను తొలగించాలని కూడా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పి సీఈఓ రామ్ రెడ్డి,డిపిఓ కల్పన,డిఆర్డిఓ కౌసల్యాదేవి,డిఎంఓ రజిని,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పలత, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సౌజన్య,డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ ప్రకాష్,కొమురయ్య, జిడబ్ల్యుఎంసి సిఎంఓ డాక్టర్ రాజేష్,ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆచార్య,డాక్టర్ రవీందర్,అర్చన,విజయ్ కుమార్,వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ కమిషనర్లు భాస్కర్,సురేష్,డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జ్ ఏఎమ్ఓ మాడిశెట్టి శ్రీనివాస్,సబ్ యూనిట్ ఆఫీసర్లు విజయేంద్ర కుమార్,యాదయ్య,నంద,హెల్త్ సూపర్వైజర్ పాలకుర్తి సదానందం,వైద్య సిబ్బంది కుమార స్వామి,చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.